# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

## కొత్త కారు!

ఒక వ్యక్తి కొత్తగా కారును కొని, అతని స్నేహితుని కొత్త కారులో తనతో రమ్మని అడిగాడు. స్నేహితుడు కొత్త కారులో ప్రయాణం చేయడానికి ఎంతో ఉత్సాహముతో సరేనని అన్నాడు. కారు కొత్తది కావడమువలన, ఎంతో మృదువుగా, శబ్దములేకుండా సాగుతున్నది.

**వ్యక్తి**: నీకు తెలుసా? ఈ కారుకు ఎ.బి.ఎస్., స్టెబిలిటీ కంట్రోల్‌కూడా ఉన్నాయి.

**స్నేహితుడు**: చాలా బాగుంది. దీని ఖరీదు ఎంత?

**వ్యక్తి**: దీనికి 19000 డాలర్లు ఖర్చు అయింది. ఐదు సంవత్సరములవరకు 0% వడ్డీకి లోను లభించింది.

**స్నేహితుడు**: మంచి బేరము (గ్రేట్ డీల్)! డీలరు ఎవరు? అసలు నువ్వు బ్రేకులు వెయ్యకుండా చాల చక్కగా కారు నడుపుతున్నావు.

**వ్యక్తి**: ఆ( అదే వెతుకుతున్నాను (అన్నాడు ఎర్రగా వెలుగుతున్న ట్రాఫిక్ లైటువైపు దూసుకుపోతూ...)

**స్నేహితుడు**: **?!@#$**

## గుజ్జుపుస్వారీ

ఇద్దరు స్నేహితులు కలుసుకున్నారు. వారి వారి దిన చర్యలను చర్చించుకుంటున్నారు.

**శేఖర్**: నీవు గత నెల రోజులుగా గుఱ్ఱపుస్వారీ చేస్తున్నావుకదా! దాని వలన నీ బరువేమైనా తగ్గిందా?

**తుషార్**: లేదు. నేను ఒక గ్రాముకూడా తగ్గలేదు. గుఱ్ఱము మాత్రము ఇరవై పౌండ్లు తగ్గింది.

**శేఖర్**: ☹!@#$

## నెంబర్లు

**సోము**: రామూ! మా నాన్నకి నెంబర్లు మూడు వరకే వచ్చు. అతనెప్పుడూ "ఒకటి, రెండు, మూడు ... స్టార్ట్" అంటాడు. స్టూడియోలో అతను రాబడి-ఖర్చులు ఎలా చూసుకుంటాడో మరి?

**రాము**: మా నాన్న మరీ అద్వాన్నం. ఆయన నెంబర్లు వెనకకి చదువుతాడు "మూడు, రెండు, ఒకటి, సున్న!" అని. స్కూల్లో ఆయన పాఠములు ఎలా చెబుతాడో ఏమో!

**సోమూ వాళ్ళ నాన్న**: ☹☺☺☹☹

## హెల్ప్!

"హెల్ప్! హెల్ప్!" అరుస్తున్నాడు ఓ వ్యక్తి నీళ్ళలో మునిగిపోతూ!

"నాకు ఇంగ్లీషు రాదు. అంతమాత్రంచేత పరీక్షలలో నేను నీలా అరుస్తున్నానా ఏం?" అంటూ సాగిపోయాడో వ్యక్తి.
☹☺☺☹☹

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*